సంజయ్ సారు.. మీరే గెలుస్తర్రు

సంజయ్‌ను ఆశీర్వదిస్తున్న మహిళ

మల్లాపూర్, అక్టోబర్ 29: 'సంజయ్ సారు.. మీరే గెలుస్తర్రు.. మా ఊరోళ్లందరూ మీకే ఓటు వేస్తమంటర్రు..' అని ఓ మహిళ కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు తెలిపింది. వివరాలిలా ఉన్నాయి. సంజయ్ కల్వకుంట్లకు ఏ గ్రామానికి వెళ్లినా అపూర్వ స్పందన లభిస్తున్నది. ఆదివారం సాతారం గ్రామంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వస్తున్న క్రమంలో రోడ్డుపై ఓ మహిళ కలిసి దగ్గరకు వచ్చి రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని మనస్ఫూర్తిగా సంజయ్‌ను ఆశీర్వదించింది.

నేడు కల్వకుంట్ల సంజయ్ ఎన్నికల ప్రచారం

మెట్‌పల్లి, అక్టోబర్ 29: కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. మేడిపల్లి, రాజేశ్వర్‌రావుపేట, చెర్లకొండాపూర్, సత్తక్కపల్లి, ఎర్రాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో చేసిన అనంతరం వెల్లుల్ల శివారులోని వీఆర్ఎం గార్డెన్స్‌లో జరిగే మండల బూత్ స్థాయి సమావేశానికి హాజరవుతారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు

కోరుట్ల, అక్టోబర్ 29: పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఆదివారం పట్టణ వంజరి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువులో ఉత్తమ ప్రతిభ చూపిన వంగరి విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఆ జిల్లా అధ్యక్షుడు బొమ్మల శంకర్, నాయకులు ముస్కెరి తుక్కారాం, ఆరే శంకర్, నవ్వోతు అంజయ్య, రాజు, నవ్వోతు రవి, బొదుకం సుధాకర్, ఆరె లక్ష్మీ నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

బట్టల వర్తక సంఘ కార్యవర్గం ఎన్నిక

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 29: మెట్‌పల్లి బట్టల వర్తక సంఘం అధ్యక్షుడిగా దార్నా సదానందం ఎన్నికయ్యారు. ఆదివారం జగ్గసాగర్ కొండ స్వామి ఆలయ ఆవరణలో మెట్‌పల్లి బట్టల వర్తక సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా చీరాల రవీందర్, కార్యదర్శిగా చిలక లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా గురుడు ప్రసాద్, కోశాధికారిగా చీరాల శ్రీనివాస్‌ను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ, సంఘం అభివృద్ధి, వర్తకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

బహ్రెయిన్‌లో బతుకమ్మ వేడుకలు

కోరుట్ల, అక్టోబర్ 29: కోరుట్ల ప్రాంతానికి చెందిన పద్మశాలీ సమాజ్ బెహరాన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను బహ్రెయిన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న పద్మశాలీయులు కుటుంబ సమేతంగా హాజరై తెలంగాణ సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబురాలు, దాండియా ఆటలతో జరుపుకున్నారు. ఇక్కడ పద్మశాలీ సమాజ్ బహ్రెయిన్ గౌరవాధ్యక్షుడు అల్లె గంగాధర్ నేత, అధ్యక్షుడు వేముల కృష్ణ, ఉపాధ్యక్షుడు గంగుల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి వేముల సుధాకర్, కోశాధికారి మేరుగు శ్రీనివాస్, మహిళలు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పదో తరగతి పూర్వ విద్యార్థులు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 29: బండలింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 2003-04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళం జరుపుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి చిన్ననాటి చేష్టలను వారు గుర్తు చేసుకుంటూ ఆనందంగా..ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. ఒకరి బాగోగులను ఒకరు తెలుసుకొని, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నవీన్, బాలు, అశోక్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

'మా మద్దతు సంజయ్ కల్వకుంట్లకే'

ఎమ్మెల్యే సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన మున్నూరు కాపు సంఘ సభ్యులు

వెంకటాపూర్‌లో మున్నూరు కాపు సంఘం సభ్యుల ఏకగ్రీవ తీర్మానం

కోరుట్ల రూరల్, అక్టోబర్ 29: కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకే తమ మద్దతంటూ వెంకటాపూర్ గ్రామంలోని జై కిసాన్ మున్నూరు కాపు సంఘ సభ్యులు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సమక్షంలో ఆదివారం ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, పథకాలను చూసి తమ కుటుంబ సభ్యులంతా కలిసి బీఆర్ఎస్‌కు అండగా నిలుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన తనయుడిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావు, జిల్లా సహకార సంఘాల ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నర్సారెడ్డి, వేంకటేశ్వరస్వామి ఆలయ అధ్యక్షుడు కట్కం రాజేశ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాస గంగారెడ్డి, రైతు బంధు సమితి గ్రామాధ్యక్షుడు బాస చంద్రశేఖర్, జైకిసాన్ మున్నూరు కాపు సంఘ సభ్యులు తోట లింగారెడ్డి, వెంకటేశ్, నర్సయ్య, లింగారెడ్డి, నారాయణ, రాజేశ్, సుధీర్, గంగాధర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సంజయ్‌ను ఆశీర్వదించండి

- కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్‌ను గెలిపించండి
- ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన
- పట్టణంలోని 12వ వార్డులో ప్రచారం

మెట్‌పల్లి : మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కల్వకుంట్ల సరోజన

మెట్‌పల్లి, అక్టోబర్ 29: ప్రజా సేవకోసం రాజకీయాల్లోకి వస్తున్న తన కొడుకు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను ఆశీర్వదించి కోరుట్ల ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి కల్వకుంట్ల సరోజన కోరారు. ఆదివారం మెట్‌పల్లి పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తన భర్త విద్యాసాగర్‌రావు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించారని, అహర్నిశలూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. అదే స్ఫూర్తితో సేవాభావంతో వైద్య వృత్తి నుంచి రాజకీయాల్లోకి వస్తున్న సంజయ్‌ను ఎమెల్యేగా గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిర్లు మార్గం లక్ష్మి, ఉజగిరి లక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ జరుపుల భారతి, నాయకులు రాయల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, అక్టోబర్ 29: పట్టణంలోని 15వ వార్డులో ఆదివారం మున్సిపల్ కౌన్సిలర్ ఆడెపు కమల ఆధ్వర్యంలో మహిళలు, యూత్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి, పథకాల అమలు తీరును వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మహిళా ప్రతినిధులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల: ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ ఆడెపు కమల

మల్లాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు

ఎంపీగా గెలిచి బీసీలకు ఏం చేశావ్

ఎంపీ అర్వింద్‌కు బీఆర్ఎస్ శ్రేణుల ఫైర్

మల్లాపూర్, అక్టోబర్ 29: ఎంపీగా గెలిచి, కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ కోరుట్ల నియోజకవర్గంలో బీసీ సంఘాల అభివృద్ధికి నిజామాబాద్ ఎంపీ అర్వింద్ చేసింది ఏమి లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాఘవపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఏనాడూ ప్రజలను పట్టించుకోలేదని, కనీసం మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మరణిస్తే పరామర్శించలేదన్నారు. నియోజకవర్గంలో తన సామాజికవర్గం అభివృద్ధికి చేసింది శూన్యమని తెలిపారు. ఎన్నికల దృష్ట్యా బీసీలకు మాయమాటలు చెబుతున్నారని, ప్రజలు వారి మాటలను నమ్మవద్దని సూచించారు. బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను తొలగించడంలో ఎంపీ అర్వింద్ కీలకపాత్ర పోషించాడని ఆ పార్టీ నాయకులే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, వైస్ ఎంపీపీ గౌరు నగేశ్, ప్రధాన కార్యదర్శి సురేశ్‌రావు, ఓస రాజారెడ్డి, పాలెపు దిలీప్, మద్దెల నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపీ అర్వింద్‌కు కోరుట్ల నియోజకవర్గ ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపీగా గెలిచి కేంద్రంలో అధికారంలో ఉండి కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఏమి చేశారో చెప్పాలని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుపై అవినీతికి పాల్పడ్డాడని ఇష్టానుసారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎవరు ఏమి చేశారో స్పష్టంగా తెలుసని, కనీసం నియోజకవర్గం గురించి ఎలాంటి అవగాహన లేకుండా అనుచితంగా వ్యాఖ్యలు చేయడం అర్థరహితమని తెలిపారు. ఇక్కడ ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, మాజీ సీడీసీ అధ్యక్షుడు అల్లూరి ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవర సురేశ్‌రావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఏనుగు రాంరెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట రాజేశ్ నాయకులు ముద్దం శరత్‌గౌడ్, ద్యాగ గంగారెడ్డి, క్యాతం జీవన్‌రెడ్డి, పాలెపు దిలీప్, క్యాతం సురేశ్‌రెడ్డి, డబ్బ రమేశ్‌రెడ్డి, ముత్యాల నరేశ్, భైరి రవికుమార్, సుద్దపల్లి లింగమూర్తి, జాగిరి చిన్నగౌడ్, తోట్ల భూమన్న పాల్గొన్నారు.

రూ.లక్ష నగదు పట్టివేత

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28: ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్ అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద శనివారం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.లక్ష నగదును పట్టుకున్నారు. పట్టుబడ్డ నగదును సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధికారులకు అప్పగిస్తున్నట్లు ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29: గోదూరు గ్రామంలో లయన్స్ క్లబ్ శ్రీ మిత్ర వారి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సౌజన్యంతో ఉచిత కంటి వైద్య ఆపరేషన్ శిబిరాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆదివారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ, గోదూరు గ్రామంలో మున్నూరు కాపు సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోమ ప్రభాకర్, లయన్స్ క్లబ్ కార్యదర్శి రెబ్బాటి రాజశేఖర్‌యాదవ్, లయన్స్ క్లబ్ సభ్యులు గూడూరి శ్రీకాంత్, నాయకులు జాజాల జగన్‌రావు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బూరం సంజీవ్, నల్ల గోపి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.